

# నది నా పుట్టుక

సబ్బని లక్ష్మీనారాయణ

# నది నా పుట్టుక

(వచన కవిత, 2000–2005)

సబ్బని లక్ష్మీనారాయణ

శరత్ సాహితీ కళాస్రవంతి, కరీంనగర్.

2005.

**NADHI NAA PUTTUKA**
Collection of Poems

Sabbani Laxminarayana
6-6-302, Sainagar,
KARIMNAGAR - 505 001.
ln_sabbani2003@yahoo.com.
Mobile : 9247270941

First Edition : Oct ober 2005.

Price : Rs. 50/-

Cover : Gangothri

For Copies :

Smt. S. Sharada.
6-6-302, Sainagar,
Karimnagar - 505 001.
Ph : 0878-2230339.

* Vishalandra Book House and
All its Branches in A.P.

* Telugu Book House
Kachiguda , Hyderabad.

Composed at :
*SHANMUKHA GRAPHICS,*
Vinayaka Market, Gandhi Road,
KARIMNAGAR. Cell : 9885114366

Printed at :
SRI BALAJI Offset Printers
Tilak Road , KARIMNAGAR.
Ph : 2243026.

## కృతజ్ఞతలు

ముందుగా
నా కవితలను ప్రచురించిన
'ఆంధ్రభూమి' ఆదివారం దినపత్రిక
'విశాలాంధ్ర' దినపత్రిక
'నేటి నిజం' దినపత్రిక
'రచన' మాసపత్రిక
'పత్రిక' మాసపత్రిక
'ఆంధ్రప్రదేశ్' మాసపత్రిక
'మూసీ' మాసపత్రిక
'పద్మ పీఠం' మాసపత్రిక
'ప్రజాతంత్ర' వారపత్రిక
'రమ్య భారతి' త్రైమాసిక పత్రిక
'ఆకాశిక్' పక్షపత్రిక
'తెలుగు పీపుల్.కామ్' సంపాదకులకు
మరియు ఇందులోని కొన్ని కవితలను ప్రసారం చేసిన
ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం, ఆకాశవాణి వరంగల్ కేంద్రం వారికి కృతజ్ఞతలు
నన్ను అభిమానించే మిత్రులు పిహెచ్.డి. మార్గదర్శకులు
డా॥ ఎం. రాజేశ్వర్ అసోషియేట్ ప్రొఫెసర్, కాకతీయ విశ్వవిద్యాలయం గారికి
స్క్రిప్ట్ సరిచూసిన మా "శరత్ సాహితీ కళాస్రవంతి" సహచర మిత్రులు
శ్రీ ఏ. గజెందర్ రెడ్డి గారికి మరియు శ్రీ కొండ్ల రామచంద్రం, శ్రీ దేవి యాదగిరి,
శ్రీ దూడం అశోక్ గార్లకు, మిత్రులు శ్రీ సంకెపల్లి నాగేంద్ర శర్మ కు
పుస్తక రూపకల్పనలో సలహాలు ఇచ్చిన మిత్రులు శ్రీ వి. ఉమాపతి రాజు గారికి,
డి.టి.పి. వర్క్ చేసిన అల్లుడు గోవర్ధన్, వేణుకృష్ణలకు
నా సహచరి శారదకు, మా శరత్‌కు, వంశీకి
పుస్తకం ప్రచురించి ఇచ్చిన సత్యనారాయణ అఫ్‌సెట్ ప్రింటర్స్ జక్కని కిషన్, ప్రభాకర్
సోదరులకు మరియు ప్రెస్ సిబ్బందికి
నా అభివృద్ధిని కాంక్షించే ఇంకెందరో ఆత్మీయ మిత్రులకు...

# కవిత్వం గురించి రెండు మాటలు

" If Poetry comes not as naturally as the leaves to a tree,
it had better not come at all "

- John Keats (1795 - 1821)

కవిత్వం పుట్టుక గురించి ఇంత కన్న గొప్పగా చెప్పవలసిన అవసరం లేదను కొంటాను. ఎందుకు రాయాలో, ఏమి రాయాలో, ఎలా రాయాలో కవి అన్నవాడికి తెలియవలసిన అవసరం ఉందనుకొంటాను. కవి ఏమి కాంక్షిస్తాడు, కవి ఏమి అనుభవిస్తాడు, కవి ఏమి పలువరిస్తాడు అనేది కాలం చెబుతుంది. కాలానికి ప్రతిబింబమే కవిత్వం ఎప్పటికీ. కవి ఎవరివాడు, ఏమిటివాడు అనేది కాలం నిగ్గుతేల్చి చెపుతుంది. కవిత్వం అనేది వాడిలో ఉంటే ఆ కవి బతుకుతాడు, లేకుంటే కాల గర్భంలో కలిసిపోతాడు. దీనికి వందేళ్ళో, యాభైఏళ్లో అక్కర్లేదు, తన జీవిత కాలంలో కొంత భాగం చాలు కవికి ఇది తెలుసుకోవడానికి. రాసిందంతా కవిత్వం అనుకొనే దశలో కవులు బతుకుతే, అక్కడ మంచి కవిత్వం పుట్టక పోవచ్చు. కవిత్వం ఇదీ అని నిగ్గు తేల్చి చెప్పడానికి పరుసవేది లాంటి మనుషులు కావాలి. అలా కవిత్వ మర్మం, రహస్యం తెలిసినవాడు ధన్యజీవి! కవిత్వం ఒక్కొక్కప్పుడు వ్యక్తిగతం, ఒక్కొక్కప్పుడు సామాజికం, కవి తన వ్యక్తిగత రూపాలను సమాజంలో చూసుకొంటాడు, ఇంకా ప్రకృతిలోని వివిధ రూపాలలో తనను తాను చూసుకొంటాడు. అలా విభిన్న పరిస్థితుల్లో కాల ప్రవాహంలో నాలోంచి వచ్చిన కవితా రూపాలే ఇవి. కొందిరినైనా కదిలించినా ఆలోచింప జేసినా నేను ధన్యున్నే.

కవిత్వ రసాస్వాదన అనేది అనుభవైకవేద్యమే. సజలమైన ఈ భావాలు ఇంకో హృదయానికి అందితే చాలు. మనిషికి, మనసుకు ఊరడింపు కవిత్వం, సర్వకళల్లానే సమాజంలో కవి, కవిలో సమాజం, వెరసి కవిత్వం. ఒక చెట్టు నుండి అంది వచ్చే ఫలాల్లాంటిదే కవిత్వం, ఒక పూవునుంచి వచ్చే పరిమళం లాంటిదే కవిత్వం. కవి మొదట హృదయ సంస్కారికావాలి, సచ్ఛీలుడు, నిజాయితీపరుడు కావాలి. అప్పుడే గొప్పగా స్పందిస్తాడు, కవిత్వం నిప్పులా అతన్ని అంటుకొంటుంది. కవిత్వం రాయడానికి కవికి విశ్వమే అవధి. గిరులు గీసుకొని పేర్లు పెట్టుకొని ఎవరెన్ని చెప్పినా, ఒక నది పుట్టినట్లు కవి పుడుతాడు, నది ప్రవహించినట్లు కవి ప్రవహిస్తాడు, ఎన్నో నూతన ఒరవడులను అందుకొంటాడు, ఆటుపోట్లకు గురవుతూ ముందుకు సాగుతాడు...

నా కవిత్వంలో ఏముందో సహృదయ పాఠకులు చెప్పాలి.

కవిత్వం నా ఊపిరి, కవిత్వం నాప్రాణం, బహుశా కవిత్వం లేకుంటే నేను లేను అంటూ ఆత్మవిశ్వాసంతో ప్రకటించుకుంటున్న కవిత్వ సంకలనమిది. వ్యక్తిగతాల నుంచి సామాజికాంశాల దిశగా నేను స్పందించిన సందర్భాలకు ప్రతిరూపమే ఇది. ఎందరో మహానుభావులు, అందరికీ వందనాలు...

కరీంనగర్, – సబ్బని లక్ష్మీనారాయణ

26.9.2005.

## జనులు పనులు చెయ్యాలి

జనులు పనులు చెయ్యాలి
నాగళ్ళు దున్నాలి, విత్తులు నాటాలి
కలుపు తియ్యాలి, పంటలూడ్చాలి, గింజలేరాలి
పశుపక్షులను, చెట్లుచేమలను పెంచాలి
జనులు పనులు చెయ్యాలి
కాడి పట్టాలి, గూడు కూర్చాలి
సమస్త బతుకు పనుల్లో
శ్రమైకజీవనసౌందర్యంతో నిమగ్నమవ్వాలి
జనులు పనులు చెయ్యాలి
కార్మికుల్లా, కర్షకుల్లా, కమ్మరుల్లా, కుమ్మరుల్లా
మట్టిమనుషుల్లా బతుకును పండించాలి
జనులు పనులు చెయ్యాలి
పల్లెల్లో చేతి నిండా బతుకుదెరువు కరువై
సమస్త చేతివృత్తులన్నీ పల్లెల్లో కరువై
పల్లెలు తల్లడిల్లుతూ
పట్నాలకు వలసపోతున్నారు జనులు కూలీల్లా
పట్నాల గుప్పిట్లో రిక్షాలు తొక్కుతున్నారు
కాంక్రీట్ వనాలకింద కూలీలవుతున్నారు
రోడ్లను తొలుస్తున్నారు, రోడ్లు పోస్తున్నారు.
రోడ్లనుపోసే చేతులే, రిక్షా తొక్కే కాళ్ళే
కాంక్రీట్ వనాలకింది కూలీలే
నదులకడ్డంగా డ్యాములు కడితే
నేలతల్లి పసిడి బంగారం కాదా!
జనులు పనులు చెయ్యాలి
డ్యాములు కట్టాలి, నాగళ్ళు దున్నాలి, విత్తులు నాటాలి
పంటలు పండించాలి, మట్టిమనుషులవ్వాలి
బతుకుల్ని పండించాలి
సమస్త జీవనవృత్తుల్లో మునిగి
జనులు పనులు చెయ్యాలి.
(4 .4 .2000 )

# మూగజీవాలు

అంబా అంటే అమ్మా అని తలిచే దేశంలో
గోమాతను దైవంగా పూజించే ప్రదేశంలో
గోమాతల గొల్లల గోపాలకృష్ణుడి సాక్షిగా
పాడిపంటల దూడూబసవన్నల సాక్షిగా
రాక్షసంగా రవాణా అవుతున్నాయి పశువులు నేడు
ఇక సంక్రాంతుల గంగెద్దు కనిపించవు
పల్లెల్లో మన పుల్లెద్దో, బక్కెద్దో, నల్లెద్దో
నాగటి చాల్లల్లో బంగారం పండించే
మన కామధేనువిక మిగులదు
కసాయి కరువచ్చి, వ్యవసాయం మూలపడి
పశువుల అంగల్ల సాక్షిగా
ఎకాఎకిన లారీల్లోకి ఎక్కించి
పశువులను రవాణా చేస్తున్నారు కబేళాల్లోకి
బతికినంత కాలం పృకృతిచ్చిన గడ్డే తిని
ఎద్దైనందుకు మొద్దు పని చేసి
పాలిచ్చి, పెరుగిచ్చి
రైతు బతుక్కి సగం ఆసరాగా నిలిచి
చచ్చాక గూడా చర్మం ఒలిస్తే
చెప్పుగానో, డప్పుగానో మిగిలే
మన గోవులు లేకుండా పోతున్నాయి
బుద్ధుడు, గాంధీ పుట్టిన దేశంలో
అహింస పరమ ధర్మం అని చెప్పబడ్డ దేశంలో
గోమాతల కన్నీళ్ళను మీరు చూసారా!
గోవు మా లక్ష్మికి కోటి దండాలంటూ
గోమాతలను కాపాడుకోవాలి ఇక
(23.1.2000)

## వేయి కెరటాలు

కాలానికి కొండ గుర్తులు కాగితాలు, కంప్యూటర్లు కాదు
నదులు, శిథిలనాగరికతలు, రాళ్లు రప్పలే
వేయి కెరటాలను మననం చేసుకొంటూ
వేయి కెరటాల ముందుకు చూస్తున్నపుడు
మానవ చరిత్ర పురోగతి గొప్పదే
ఇవ్వాళ్ళ చరిత్రను చదువుకుందామంటే
ఒక జాతి చరిత్రో, ఒక దేశ చరిత్రో కాదు
యావత్ ప్రపంచ చరిత్ర, విశ్వ మానవ చరిత్రనే చదువుకోవాలి
వేయి కెరటాల ఈ పండుగ సర్వ మానవ ప్రపంచపండుగ
పోయిన ఈ శతాబ్దం, ఈ సహస్రాబ్దం
సర్వ ప్రపంచాన్ని యింటి ముంగిట్లోకి తెచ్చింది
చరిత్రలో తుఫానులు ఉండచ్చు, వరదలు ఉండచ్చు
భూకంపాలు రావచ్చు, లావా పెళ్లుబుకచ్చు
అగ్ని శిలలు పడచ్చు, ప్రపంచ యుద్ధాలు, స్టార్ వార్‌లు,
గల్ఫ్ వార్‌లు, కార్గిల్ యుద్ధాలు జరిగి ఉండచ్చు
మానవాళి నాశనం కొంత జరిగుండచ్చు
కాని డైనోసారులు అంతరించిన నాటి స్థితి
రాకూడదనే కోరుకుందాం
మానవుడు శతాబ్దాల ప్రగతిలో
అద్భుతంగా నిర్మించుకున్న ఈ సుందర ఉద్యానవనం
ఈ అందాల అద్భుత అపురూప స్వర్గం
ఎన్నడైనా ఎప్పుడైనా పిచ్చోడి చేతిలో రాయిలా
ఒక్క ఆటంబాంబుతో సర్వ నాశనం అయిపోతుందేమోనని భయం
అందుకే శాంతిని, ప్రేమను, అహింసను ప్రబోధించడానికి
వేయి మహాత్ములు, అహింసా మూర్తులు, శాంతి సందేశకులు
పుట్టాలని కోరుకుందాం
దూరాలు చెరిగిపోతున్నాయి ప్రపంచంలో
కాలంతో పోటీపడి ప్రగతి ముందడుగు వేసింది
మనుషులంతా ఒక్కటే, మనుష్యైక కుటుంబం అని
కొత్త సహస్రాబ్ది కోసం భూదేవంత చేతుల్తో, ఆకాశమంత నిర్మల హృదయంతో
స్వాగతం పలుకుదాం.
(కొత్త సహస్రాబ్ది సందర్భంగా, 1-1-2000)
(ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం ద్వారా ప్రసారం)

# నది నా పుట్టుక

నదిలా ప్రవహించాలి నిండుగా
చెట్టులా బతుకాలి పరోపకారిలా
మహాసముద్ర ఘోషతో
బతుకును మోయాలి సహనంగా
పథికుడెవరో, పామరుడెవరో
మిత్రుడెవరో, శత్రువెవరో తెలియక
ఎంత నిజాయితీగా, నిర్భయంగా బతుకుతాయి ఇవి !
ఇవ్వాళ్ల బంధించబడిన నదిలా
గిలగిలా కొట్టుకుంటుంది హృదయం !
ఎవరాపుతారు నది హోరును, నది జోరును
నది ఒంటరిదే ముందుగా
అది తన బాటను తానే స్పష్టపరుచుకుంటూ
దేశ అంగాగాల్ని తడుముతూ
తనతో సంగమించే నదుల్ని, ఉపనదుల్ని కలుపుకొని
ముందుకు సాగుతుంది
ఎవరి మాటకోసమో, పొగడ్త కోసమో, సంకీర్తన కోసమో
పొంగులు పొంగి ప్రవహించదు నది
నదిపాట, నదిబాట, నది ప్రవాహం
సహజంగా, నిజాయితీగా ఉంటుంది
నది ఒక సజీవ నాగరికత
ఎవరైనా వెక్కిరించినా, దూషించినా
నదికి పోయేదేముంది
నది ఒక పల్లెకో, పట్నానికో, నగరానికో మాత్రమే చెందదు
నది ఒక వర్గానికో, కులానికో, మతానికో మాత్రమే చెందదు
నది ఒక జాతికి, ఒక దేశానికి చెందుతుంది
అది తన ప్రవాహం, జనప్రవాహంతో కలిసి
నిదానంగా, సజీవంగా ప్రవహిస్తుంది.
నది చరిత్రే నా చరిత్ర
నది పుట్టుకే నా పుట్టుక
నేను నదిని నిరంతర ప్రవాహశీలిని.

5-9-2000

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Nadi+Na+Puttuka**

* * *